# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 13 | మే | 2024    పేజీలు: 4


## నేడు పోలింగ్ సందర్భంగా ఓటరు టర్నవుట్ నివేదికలు సకాలంలో అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జండగే**



2

# ఎన్నికలకు పార్టీలు ఓటర్లు సిద్ధం..






### భువనగిరి పార్లమెంటులో హేమా హేమీల ప్రచారం

**బీసీల కార్డు పనిచేస్తుందా..!**

**ఓసి వైపై మొగ్గు చూపుతురా..!**

**ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న నాయకులు**

**సంస్థాన్ నారాయణపురం, మే 12, (ప్రజాజ్యోతి) :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఈసారి పోటీ చేస్తున్న అన్ని ప్రధాన పార్టీల లోని హేమా హేమీలు ఎన్నికల ప్రచారం నిర్వహించి భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ రైళ్లను పరిగెత్తించారు. నిత్యం ప్రచార హోరును సాగించి ఎత్తులు పై ఎత్తులు వేస్తూ అభ్యర్థులను ప్రజల మందుకు తీసుకువచ్చారు. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించడానికి ఏకంగా

..మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన.
రూట్ వారీగా వెళ్లే వాహనాల పరిశీలన.
జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.
సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్య రావ్ సూర్యవంశీ



2

## కొన్ని గంటలే కీలకం

**గుట్టు చప్పుడు కాకుండా ప్రధాన పార్టీలు**




4

## ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల దాసరి చందన

నల్లగొండ మే 12(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులు అందరూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల దాసరి చందన ఆదేశించారు. ఎక్కడ ఏలాంటి సంఘటనలు జరగకుండా సోమవారం నాటి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలన్ని కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటికప్పుడు

..మిగతా 2లో





# ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలి

**మొదటి పేజీ తరువాయి...**

పరివేక్షించాలని అన్నారు. వారికి కేటాయించిన విధులను ఏలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని, ముఖ్యంగా మాన్ పవర్ మేనేజ్మెంట్, మాక్ ఫోలింగ్, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈవీఎంల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒక సారి ఇచ్చే పోలింగ్ శాతం వివరాలు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా,సెక్టార్ల వారిగా సేకరించి కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ శాతాన్ని తయారు చేయాల్సిందిగా ఆదేశించారు. సెక్టోరల్ అధికారుల నంబర్లతో పాటు, ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న విషయాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా గమనించాలని అన్నారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి అన్ని రూట్లు ట్రాక్ చేయాలని, పోలైన ఈవీఎంలన్నీ అని శెట్టి దుప్పలపల్లి లోని స్ట్రాంగ్ రూమ్ కి వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే ఆశ, అంగన్వాడీల సహకారాన్ని తీసుకోవాలని, క్యూ ల నిర్వహణ వంటి అంశాలలో పోలీసులకు సహకరించి విధంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, రాత్రి మొత్తం తిరగాలని అన్నారు. వర్షం వచ్చిన పోలింగ్ కేంద్రాలలో ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైనంత మంది హమాలీలను ముందే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# ఎన్నికలకు పార్టీలు ఓటర్లు సిద్ధం..

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బిజెపి పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వంటి హేమాహేమీలు ప్రచారం నిర్వహించి కార్యకర్తల్లో పె నూరి పోశారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించడానికి ఆ పార్టీ అఖిలభారత అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ లో గెలిపించడానికి ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, జగదీశ్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఇక సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించడానికి ఆ పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బి వి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం లు విస్తృత ప్రచారం నిర్వహించారు. బహిరంగ ప్రచారం ముగియడంతో ఆదివారం రాజకీయ పార్టీలు నాయకులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వాళ్ల ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 18 లక్షల 8 485 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మూడు లక్షల 39 వేల మంది ఓటర్లు ఉండగా భువనగిరి నియోజకవర్గం లో 2,20,000 మంది ఓటర్లు ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో 2,141 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. అవసరమైన పోలింగ్ సిబ్బందిని పోలీసులను అధికారులు ఏర్పాటు చేశారు. ఇక రాజకీయ పార్టీ ల నాయకులు ఓటర్లను ఆకట్టుకోవడానికి విస్తృత ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభలు, ర్యాలీలు, కార్నర్ మీటింగులతో హోరు కొనసాగించారు. బిజెపి ప్రధానంగా జాతీయ సమస్యలు, ఇతర పార్టీలలో అవినీతి అక్రమాలు హిందూ మతాన్ని మత విశ్వాసాల పై ప్రధానంగా ప్రచారం నిర్వహించారు. బీసీ అభ్యర్థి మాజీ ఎంపీగా అనుభవం ఉన్న బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి తొలిసారిగా పోటీపడుతున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి కి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం ,ఏడు నియోజకవర్గాల్లో ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ చెందినవారు కావడం, ప్రభుత్వ హామీలను వివరించడం వంటి కలిసి వచ్చే అంశంలుగా ప్రచారం చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి శ్యామ మల్లేష్ కూడా బీసీ అభ్యర్థి కావడం బిఆర్ఎస్ కు కలిసి వచ్చే అంశంగా ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రచార సరళని ఉపయోగించి కాంగ్రెస్, బిజెపిపై విమర్శలు గుప్పించి కార్యకర్తలను చైతన్యం చేశారు. సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రజల మధ్యన ఉంటూ నిత్యం ప్రజా పోరాటాలు చేసిన వ్యక్తిగా ఆ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించింది. ఎన్నికల్లో బీసీ కార్డు పని చేస్తే బిజెపి బిఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులు బూర నర్సయ్య గౌడ్, క్యామ మల్లేశులు బీసీలు కావడం ఇక్కడ ప్రధానంగా చర్చ కొనసాగుతున్నది. బీసీలు ఇద్దరిలో ఎవరి వైపు నిలబడతారో చర్చనీయాంశంగా మారింది. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓసి అభ్యర్థి కావడం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం ఒక్కడే ఓసి అభ్యర్థి కావడం కూడా కలిసి వచ్చే అంశంగా మరో వైపు చర్చ కొనసాగుతున్నది. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది పోటీలో ఉన్న అభ్యర్థుల గుండెల్లో మాత్రం ఎన్నికల రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పవచ్చు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 8 లక్షల ఏడువేల ఓట్లు, టిఆర్ఎస్ కు ఐదు లక్షల 60000 ఓట్లు, బిజెపికి 75 వేల ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో అభ్యర్థులు గెలవాలంటే ఆరు లక్షల పై చిలుకు ఓట్లను సాధించి న అభ్యర్థి గెలిచే అవకాశం ఉన్న గణాంకాలు వివరిస్తున్నాయి. మరి ఓటర్ల మనసులో జాతీయ అంశాలు, ప్రాంతీయ అంశా లు, కులాల అంశాలలో వేటి వైపు మొగ్గుచూపుతారో వేచి చూడాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

**సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన.**
**రూట్ వారీగా వెళ్లే వాహనాల పరిశీలన.**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**
**సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్య రావ్ సూర్యవంశీ.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 12(ప్రజాజ్యోతి): ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.ఆదివారం స్థానిక సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ డిట్రిబ్యూషన్ సెంటర్ ను సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ,యస్.పి రాహుల్ హెగ్డే లతో కలసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఆయా పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు రూట్ ల వారీగా పోలింగ్ సిబ్బంది,ఈవిఎమ్స్ సెక్టార్ అధికారి పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తుతో వాహనాలను



తరలించామని కలెక్టర్ తెలిపారు.అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 112 రూట్లలో 1201 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో 10,000,12 మంది ఓటర్లు ఉన్నారని,123 సెక్టార్ అధికారులు,5600 మంది పోలింగ్ అధికారులు అలాగే 173 మంది మైక్రో అబ్జర్వర్లు,వాలంటరీలు 729 మంది,అంగవైకల్యం ఉన్న వారికై 729 ఆటోలు ఏర్పాటు చేశామని తెలిపారు.229 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లోపల,బయట 458 కెమెరాలను పోలింగ్ పరిశీలన జరుగుతుందని తెలిపారు.1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఐదు మంది పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని తెలిపారు.అంతకు ముందు కోదాడ లోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సాధారణ పరిశీలకులు తో కలసి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.తేదీ 13.5.2024 న పోలింగ్ ఉదయం 7.00 ల నుండి సాయంత్రం 6.00 వరకు జరిగితుందని ఓటర్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 12 రకాల గుర్తింపు కార్డులు చూపి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సి.విజిల్ ద్వారా 69 ఫిర్యాదులకు 53 పరిష్కరించామని, 16 డ్రాప్ అయ్యాయని తెలిపారు.జిల్లాలో అన్ని చెక్ పోస్టుల ద్వారా నేటి వరకు నగదు రూ.2,92, 07,642.00 అలాగే బంగారం, వెండి విలువ రూ.1,21,43,767.00 అలాగే ఇతర వస్తువులు1,06,96,801.90 సీజ్ చేసామని అలాగే సీజ్ చేసిన నగదు రూ.2,32,642.00 అలాగే మొత్తం సీజ్ చేసిన బంగారం,వెండి అలాగే ఇతర వస్తువులు విడుదల చేయడం జరిగిందని నగదు రూ.75 వేలు మాత్రమే బాధితులకు అందచేయవలసి ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ వేణు మాధవ్,డి.ఎస్.పి. రవి,తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి,కృష్ణయ్య, మహేంద్ర రెడ్డి, వినోద్ కుమార్ ఆర్.టి.సి జి. ఏకాంబరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలింగ్ సందర్బంగా ఓటరు టర్నవుట్ నివేదికలు సకాలంలో అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జండగే**

భువనగిరి,మే 12 ప్రజాజ్యోతి: ఆదివారం నాడు ఆయన అధికారులతో సమావేశమై రేపు పోలింగ్ సందర్భంగా పారమ్లెంట్ నియోజక వర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన పోలింగ్ సరళి సంబంధించిన రిపోర్టులు,ఓటర్ టర్నవుట్ రిపోర్టులు,ఇఏఎం రీప్లేస్మెంట్ రిపోర్టులు,అబ్జర్వర్ టీమ్ రిపోర్టులను సకాలంలో సేకరించాలని,ఓటింగ్, పర్సంటేజ్ తదితర వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు.పి.బెన్ షాలోమ్,నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, సునంద,సాహితి,ఎన్నికల విభాగం సూపరిం టెండెంట్లు నాగేశ్వ రాచారి,రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్‌కు సర్వం సన్నద్ధం

**పోలింగ్ కేంద్రాలకు తరలిన సామాగ్రి, సిబ్బంది**

**పర్యవేక్షించిన సాధారణ అబ్జర్వర్ మనోజ్ కుమార్ ఎం.ఎస్**






మిర్యాలగూడ, మే 12,( ప్రజా జ్యోతి ) : లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నేడు జరగనున్న పోలింగ్ కార్యక్రమానికి ఎన్నికల సామాగ్రి అధికారులు సిబ్బంది ఆదివారం తరలి వెళ్లారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, సిబ్బంది 264 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో ఆదివారం మధ్యాహ్నం నుండి తరలి వెళ్లారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ (డిఆర్‌సి) కేంద్రానికి ఉదయం నుంచే ఎన్నికల పిఓలు, ఏపిఓలు చేరుకున్నారు. సుమారు 1,250 మంది సిబ్బంది మిర్యాలగూడ ఏఆర్ఓ, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాల పిఓలు, ఎపిఓలకు ఇవిఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామాగ్రిని అందజేశారు. వారు సామాగ్రిని పరిశీలించి ఇవిఎంలు పని చేస్తున్నాయా,లేదా అని పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసే అవకాశం ఇచ్చారు. సామాగ్రి తీసుకున్న పీఓలు, ఎపిఓల పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు వెళ్లే తొలి బస్సుకు ఆర్డీఓ శ్రీనివాసరావు, ఎఎస్పి పి. రమేష్, డిఎస్పి కె.రాజశేఖర్ రాజులు జెండా ఊపి ప్రారంభించారు. మొదటి బస్సు అడవిదేవులపల్లి మండలానికి తరలివెళ్ళింది. ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం జనరల్ అబ్జర్వర్ మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి నిశితంగా పరిశీలించారు. పోలింగ్‌కు వెళ్ళే అధికారులు సామాగ్రి పూర్తిగా అందిందా లేదా చూసుకోవాలని కోరారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించి పోలింగ్ బక్రీద్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్లు ఎన్. హరిబాబు, సురేష్, జవహర్ లాల్ , శ్రీనివాస్ శర్మ, ఎంఈఓ బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి. కోటయ్య యాదవ్ తదితరులున్నారు.

## అమ్మ తర్వాత నర్సు అమ్మల సేవలు ఎనలేనివి



**అంతర్జాతీయ నర్స్ డే సందర్భంగా నర్సులకు సత్కారం**

మిర్యాలగూడ, మే 12, ( ప్రజా జ్యోతి ):ప్రతి మనిషి జీవితంలో అమ్మ తర్వాత.. అన్ని రకాల సేవలు చేసేది నర్సు అమ్మలే అని కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్సింగపురం జగన్ అన్నారు. అంతర్జాతీయ నర్స్ డే సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని కార్నర్ స్టోన్ పాఠశాలలో నర్సులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమేజ్ బాబా మాట్లాడుతూ కులం, మతం,జాతి, పేదలు సంపన్నులు అనే తేడా లేకుండా ఇలాంటి శారీరక ఇబ్బందులు పడుతున్న సేవలు అందించి స్వస్థత చేకూర్చే వాళ్ళు నర్సులేనని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటిండెంట్ భాగ్యమ్మ, హెడ్ నర్సు షాహిన్ ఖాన్, తో పాటు 30 మంది నర్సులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సత్కరించిన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్

**కాపుగల్లు తాజా మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**



కోదాడ టౌన్ మే 12 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షుడు కాపుగల్లు తాజా మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు ఆయన సతీమణి ఎంపీటీసీ కాసాని ఉమా శనివారం రాత్రి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా పార్టీలో వచ్చిన వారు పాతవారితో కలిసి పనిచేయాలని పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు కీలకం

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**దాచేపల్లి మనోహర్ గుప్తా**



చౌటుప్పల్ మే 12 ( ప్రజా జ్యోతి ) ప్రజా స్వామ్య వ్యవస్థలో కీలక మైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని దేవలమ్మ నాగారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకుని సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఓటు ఎంతో విలువైనదని దానిని వృథా చేయొద్దన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు ఒత్తిడి, ప్రలోభాలకు గురి చేస్తారని వాటికి ప్రలోభపడకూడదన్నారు. బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

నాంపల్లి,మే,12(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరగనుండగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 303 పోలింగ్ బూత్ లో 949 ఓట్లు, 304 పోలింగ్ బూత్ లో 1226 ఓట్లు,305 పోలింగ్ బూత్ లో 1123 ఓట్లు ఉన్నట్లు ప్రిసిడింగ్ అధికారి సిహెచ్. బిక్షమయ్య తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల సమయం ఉంటుందని, ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

## బీఎస్పీ అభ్యర్థి అయితరాజు అభేందర్ అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలి

**బీఎస్పీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్**



నార్కట్ పల్లి మే 12( ప్రజా జ్యోతి) భువనగిరి పార్లమెంటు బిఎస్పీ అభ్యర్థి ఐతరాజు అభేందర్ అధిక ఓటు వేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ కోరారు. మతాల పేరుతో, కులాల పేరుతో ప్రజలను ఓట్ల అడగడానికి వస్తున్న బూర్జవ పార్టీలను తరిమికొట్టాలని ఆయన అన్నారు. రాజ్యాంగం ద్వారానే ఎంపీ, ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులుగా రాజ్యం ఏలుతున్నారని, రాజ్యాంగం మారుస్తామని పదే పదే చెబుతున్నారు కానీ, రాజ్యాంగాన్ని పరిరక్షించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ కే సాధ్యమని, బహుజన్ సమాజ్ పార్టీని అత్యధికంగా ఓటు వేసి, గెలిపించాలన్నారు.

## ఓటు వేసి ఏడు సెకండ్లు ఆగకపోతే అంతే.!!

నిడమానూరు, మే12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. దీంతో సొంతూర్లకు ఓటర్లు వెళ్తున్నారు. అయితే కొత్తగా ఓటు వేసే వాళ్లకు చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ‘ఈవీఎంలో బటన్ నొక్కగానే ఓటు పటినట్టేనా.. ఇంకా ఏమైనా చేయాలా అనే అనుమానాలు ఉంటాయి. సరిగా వేశామా లేదా.. నా ఓటు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనే ప్రశ్నలు వేసుకుంటుంటారు. ఎన్నికల అధికారులు, స్థానిక నాయకులు అవగాహన కల్పించినప్పటికీ అనుమానాలు మాత్రం కొత్త ఓటర్లలో కలుగుతున్నాయి.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ...

ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు ఓటర్ స్లిప్పుతో పాటు కచ్చితంగా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి.

ఓటర్ ఐడీ, ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, జాబ్ కార్డు, ఉపాధి హామీ కార్డు, పాస్ పోర్ట్, బ్యాంకు, పోస్టాఫీసు బుక్, యుడీఐడీ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకుని వెళ్లాలి.

పోలింగ్ బూత్‌లోకి వెళ్లగానే పోలింగ్ సిబ్బందికి ఓటర్ స్లిప్పు చూపించాలి. వాళ్లు తరవుగా చెక్ చేసి ఓటరు వీరే అని నిర్ధారణకు వస్తారు. ఆ తర్వాత ఎడమ చేతి చూపుడు వేలికి సిరా గుర్తు వేస్తారు. ఆ తర్వాత 17ఏ ఫారంలో నమోదు చేస్తారు. వేలి ముద్ర లేదా సంతకం చేయించుకుంటారు. ఎలక్టోరల్ రోల్ కాపీలో గుర్తు పెట్టి ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌కు వెళ్లమని చెబుతారు. ఓ చిన్నగదిలో ఈవీఎం మెషిన్, దాని పక్కన వీవీపాడ్ యంత్రం (ఎవరికి ఓటు వేశారో కాగితంపై చూపిస్తుంది) ఉంటుంది.

ఇక ఈవీఎంపై ఓవైపు అభ్యర్థుల పేర్లు, మరోవైపు వారి గుర్తులు ఉంటాయి. వాటి పక్కనే నీలి రంగు బటన్స్ ఉంటాయి. ఈ నీలి రంగు బటన్‌పై నొక్కితే మీ ఓటు నమోదు అయినట్టు.

బటన్ నొక్కిన తర్వాత 5 సెకన్ల పాటు చిన్న శబ్దం వినిపిస్తుంది. వెంటనే వీవీప్యాట్‌పై పచ్చని లైట్ వెలుగుతుంది. వీవీప్యాడ్‌పై చూస్తే మీరు ఓటేసిన అభ్యర్థి గుర్తు, ఈవీఎంపై అతనికి కేటాయించిన నెంబర్, పేరు ముద్రించిన కాగితపు స్లిప్ ఏడు సెకన్ల పాటు కనిపిస్తుంది. ఈ ఏడు సెకన్ల తర్వాత స్లిప్ బాక్సులో పడుతుంది. దీంతో ఓటు హక్కు వినియోగం పూర్తి అవుతుంది.తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో ఈవీఎంపై అభ్యర్థికి ఓటు హక్కును వినియోగించుకోవాలి.





# ఎన్నికలకు సర్వం సిద్ధం

గరిడేపల్లి మే12 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నల్లగొండ లోక్ సభ స్థానానికి నేడు జరుగనున్న ఎన్నికలకు అధికారులు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పోలింగ్ నిర్వాహణకు సర్వం సిద్ధంమైంది. మండలంలో 32 గ్రామ పంచాయితీలకు సంబందించి 46,145 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 22,335 మంది, మహిళలు 23,803 మంది, థర్డ్ జెండర్ 7 మంది ఉన్నారు. వీరందరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు మండల వ్యాప్తంగా 57 పోలింగ్



కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 57 మంది ప్రిసైడింగ్ అధికారులు, 57 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 11 4 మంది ఓపీఓలు, 7 గురు సెక్టోరియల్ అధికారులు విధులు నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, తహసీల్దార్ బి.కవిత తెలిపారు. వీరితో పాటు ఎన్నికలు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగేందుకు 120 మంది పైగా సిబ్బందితో గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. అలాగే మండలంలో పొనుగోడు, వెలిదండ, గానుగుబండ, కల్మల్చెర్వు, రాయినిగూడెం, కొత్తగూడెం గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. అలాగే మండలంలో ఐదు స్ట్రైకింగ్ ఫోర్స్ను నియమించినట్లు తెలిపారు. కాగా పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరరకు ఉండనుంది.

# కాంగ్రెస్ పార్టీలోకి బి ఆర్ ఎస్ పార్టీ నుండి భారీగా చేరికలు



చివ్వెంల మే 12(ప్రజాజ్యోతి):చివ్వెంల మండల గాయం వారి గూడెం గ్రామ పంచాయితీలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారాస నుంచి పలువురు నేతలు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరిని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చింతమళ్ల రమేష్,సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ధారావత్ వీరన్న నాయక్,సీనియర్ నేతలు కలకోట్ల సంజీవ,ధారావత్ బీక్యా సైదులు,కుంచం రాములు,నామ శేఖర్, వరప్రసాద్, మోహన్,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు దేవరకొండ సాయికృష్ణ, పార్టీలో చేరిన వారిలో భారాస సీనియర్ నాయకుడు ధారావత్ మల్సూర్,భారాస యూత్ అధ్యక్షుడు రెవిడాల సతీష్,నాయకులు కుంచం రవి,కలకోట్లశంకర్,రమేష్ ,ధారావత్ శ్రీను,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ఏజెంట్‌లుగా కూర్చుంటున్న వారు జాగ్రత్తలు పాటించాలి

నిడమనూరు,మే12(ప్రజాజ్యోతి):పోలింగ్ కేంద్రం వచ్చిన ఈవిఎం మిషన్ ఈవిఎం ప్యాడ్ యూనిట్ కంట్రోల్ యూనిట్ సీరియల్ నెంబర్ నోట్ చేయాలి.

-పోలింగ్ ఏజెంట్స్ ఉదయం 5:30 కి పోలింగ్ స్టేషన్ కి చేరుకోవాలి. మాక్ పోల్ 5:30 ఉదయం కి స్టార్ట్ అవుతుంది.మోకోపోల్ చేయాలంటే మినిమం ఇద్దరు ఏజెంట్లు ఉండాలి. ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వెయిట్ చేస్తారు. ఏజెంట్లు రానిపక్షంలో పోలింగ్ సిబ్బంది మోకోపోల్ చేస్తారు.

-మాక్ పోలింగ్ జాగ్రత్తగా చూసుకోండి. ఏ గుర్తుకు ఎన్ని వోట్లు వేశారో నోట్ చేసుకొని కౌంటింగ్ లో కరెక్టుగా వచ్చాయో లేదో చూసుకొండి.

-మాక్ పోలింగ్ ముగిసిన తరువాత క్లియర్ బటన్ నొక్కాలి. లేకపోతే మెయిన్ కౌంటింగ్ లోకి వస్తుంది.

-మాక్ పొలింగ్ లో వచ్చిన ఓట్లు వేరే కవర్ లో పెట్టి సీల్ వేయాలి.

-మాక్ పోలింగ్ అయ్యాక క్లియర్ బటన్ నొక్కారా లేదా చూడండి. ఓట్లు క్లియర్ చేసాక సీల్ వెయ్యాలి. అప్పుడు క్లియర్, కౌంట్ బటన్ లు పని చెయ్యకుండా మొదటి సీల్ వేస్తారు. వివి పాట్ లను కూడా జాగ్రత్తగా చూడండి.

-ఈవియంల దగ్గరికి పోలింగ్ సిబ్బంది గాని, ఏజెంట్లు గాని ఎట్టి పరిస్థితుల లోనూ వెళ్ళకూడదు.

-ఓట్ వెయ్యలేని వాళ్లు సహాయకులను వాళ్ళే తెచ్చుకోవాలి. అంతే తప్ప పోలింగ్ సిబ్బంది సాయం చేయకూడదు.

-మీ దగ్గర కూడా లిస్టులు ఉంటాయి. పోలైన ఓట్లు టిక్ పెట్టు కోవాలి. మధ్య,మధ్యలో ఎన్ని ఓట్లు పోలు అయినాయో చెబుతారు.లెక్క కరెక్టుగా ఉందో లేదో చెక్ చేసుకోవాలి.

-పోలింగ్ అంతా అయి పోయాక క్లోజ్ బటన్ ప్రెస్ చేసి సీల్ చేస్తారు. క్లోజ్ బటన్ నొక్కారో లేదో జాగ్రత్తగా చూడండి. లాస్ట్ కి వేసే సీల్ మీద నెంబర్ ఉంటుంది. ఆ నెంబర్ నోట్ చేసుకోవాలి. ఆ సీల్ మీద పోలింగ్ ఆఫీసర్ తో పాటు ఏజెంట్స్ కూడా సంతకాలు చెయ్యాలి.

-ఈవీఎంల బాటరీ ఆఫ్ చేశారో లేదో చెక్చేసుకోండి.

-తరువాత ఈవీఎం లను క్లాత్ కవర్ లో పెట్టి లక్కతో సీల్ వేస్తారు. ఆ సీల్ మీద ఏజెంట్ స్పెషల్ గా ఏదన్నా గుర్తుతో సీల్ వెయ్యచ్చు. రేపు కౌంటింగ్ అప్పుడు మళ్ళీ ఇవి అన్ని గుర్తించాల్సి ఉంటుంది.

-మీ దగ్గర వున్నా లిస్టుల ద్వారా దొంగ ఓటర్ లను జాగ్రత్తగా గుర్తించండి.

-వీలయినంత వరకు పోలింగ్ అయిపోగానే వెళ్ళి పోకుండా ఈవిఎంలను పోలింగ్ సెంటర్లో అప్పగించేంత వరకు జాగ్రత్తగా చూడండి.

-లాస్ట్ లో వేసే సీల్ నంబర్, ఏజెంట్ సంతకాలు, ఏజెంట్ వేసే లక్క సీల్ ఇవి చాలా ముఖ్యం.

-పొలింగ్ ముగిసి సీల్ వేసిన తరువాత ప్రొసీడింగ్ ఆఫీసర్ దగ్గర 17సి ఫారం ( పొలింగ్ అకౌంట్) తీసుకొని మీ పార్టీ అభ్యర్థి ,పార్టీ కార్యాలయానికి అందజేయాలి.

# ఎరక్క పోయి... ఇరుక్కున్న వీధి కుక్క...

గరిడేపల్లి మే 12(ప్రజా జ్యోతి):



డబ్బా నుంచి తన మూతి వస్తుందా రాదా అనేది తెలియక వీధి కుక్క ఇరుక్కుపోయిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్మిపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకపోతుల గోపి కిరాణా దుకాణం నిర్వహిస్తుంటాడని, శుక్రవారం సాయంత్రం దుకాణంలో స్వీట్ డబ్బా ఖాళీ అవడంతో ఆ డబ్బాను తన దుకాణం ముందు ఉంచగా అక్కడకు వచ్చిన ఓ కుక్క ఆ డబ్బాలో ఉన్న స్వీట్ ముక్కల కోసం తన మూతిని ఆ డబ్బాలో పెట్టిందన్నారు. మరలా తన మూతిని వెనుకకు తీసుకునే క్రమంలో డబ్బాలో మూతి ఇరుక్కుపోయింది. దీంతో కుక్క గత రెండు రోజులుగా నీరు, ఆహారం లేకుండా తిరుగుతుందని అన్నారు.కాగా డబ్బాలో ఇరుక్కున్న కుక్క మూతిని బయటకు తీయాలంటే అది కరుస్తదేమోనని గ్రామస్తులు ఎవరూ సాహసం చేయలేకపోవడం గమనార్హం.

# సూర్యాపేట జిల్లాలో 48 ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 12(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రతి నియోజక వర్గం లో ఐదు ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రాలు ,



ఒక్క ఆదర్శ వికలాంగుల పోలింగ్ కేంద్రం , ఒక ఆదర్శ యూత్ పోలింగ్ కేంద్రం అలాగే ఐదు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి పోలింగ్ కేంద్రాలను ఓటర్లు తప్పక వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచి ఇతర పోలింగ్ కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కొన్ని గంటలే కీలకం..

**గుట్టు చప్పుడు కాకుండా ప్రధాన పార్టీలు**

నిడమనూరు, మే12(ప్రజాజ్యోతి):ఎన్నికల ప్రచారం ముగిసి 24గంటలు సమయం గడిచిపోయింది. అన్ని పార్టీలు ఓటర్లను మచ్చిక చేసుకోవడంపై ఫోకస్ పెట్టాయి. ప్రతికూలంగా ఉన్న గ్రామాలు, ఏరియాలపై ఫోకస్ పెట్టి, తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగే విధంగా ప్లాన్ వేస్తున్నాయి. అందుకోసం క్షేత్ర స్థాయిలో ఉన్న లీడర్లకు ఫోన్లు, వాట్సాప్ ద్వారా దిశానిర్దేశం చేస్తున్నాయి. అదేవిధంగా మరో 10గంటలల్లో తటస్థ ఓటర్లు ప్రత్యర్థి పార్టీ వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

**కొన్ని గంటలే కీలకం**

ఓటింగుకు కేవలం కొన్ని గంటల సమయం ఒడటంతో, అన్ని పార్టీలు పోల్ మేనేజ్ మెంట్‌పై దృష్టిపెట్టాయి. తమ కేడర్ ను రంగంలోకి దింపి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు సలహాలు,సూచనలు చేస్తున్నాయి. బలహీనంగా ఉన్న గ్రామాలు, ఏరియాల్లో ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్నాయి. అందుకోసం శనివారం సాయంత్రం నుంచే స్థానిక లీడర్లతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డాయి. ప్రధానంగా నెగిటివ్ ఉన్న పోలింగ్ స్టేషన్ల పరిధిలో డబ్బుల పంపిణీకి అన్ని పార్టీలు కేడర్ ను సిద్ధం చేశారనే ప్రచారం జరుగుతోంది. ఏ గ్రామంలో ఎంత మొత్తంలో డబ్బులు పంపిణీ చేయాలి? ఏ సామాజిక వర్గానికి ఇవ్వాలి? అనేది ముందుగా ప్లాన్ వేసుకుని డబ్బులను సరఫరా చేశారనే చర్చ జరుగుతోంది. అయితే ప్రత్యర్థి పార్టీలు డబ్బులు పంపిణీ చేస్తుంటే అడ్డుకోవద్దని అన్ని పార్టీలు తమ కేడర్ ను ఆదేశించినట్లు సమాచారం.

**మినిమం రూ.250,మ్యాగ్జిమం రూ.500**

అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బుల పంపిణీ పెద్దగా కనిపించడం లేదు. కానీ పార్టీల మధ్య ముఖాముఖీ పోటీ ఉన్న సెగ్మెంట్లలో డబ్బుల పంపిణీ జోరుగా సాగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. కొన్ని చోట్ల ప్రత్యర్థి పార్టీతో సమానంగా డబ్బులు ఇస్తుండగా, ఇంకొన్ని చోట్ల అదనంగా రూ.100 నుంచి రూ.200 వరకు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. చాలా నియోజకవర్గాల్లో ఓటుకు రూ.200 పంపిణీ చేసేందుకు పార్టీలు రెడీ అయినట్టు సమాచారం. అయితే ద్విముఖ పోటీ తీవ్రంగా ఉన్న సెగ్మెంట్లలో కొన్ని పార్టీలు రూ.500 వరకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్టు ప్రచారం ఉంది. అయితే సెగ్మెంట్లలో ఓటర్లందరికీ డబ్బులు ఇవ్వాలంటే ఖర్చు అధికం అవుతుందన్న భయంతో పార్టీలు 50 నుంచి 60 శాతం ఓటర్లకు మాత్రమే డబ్బు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్టు సమాచారం.హా

